RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 74 మంగళవారం 16-07-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

బద్వేలు, ఆశా కార్యకర్తల సమావేశం సోమవారం బద్వేల్ పట్టణంలోని జేవి భవనం నందు నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన కడప కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు ఆశ కార్మికులకు పిలుపునిచ్చారు ఈ ధర్నా సందర్భంగా కార్మికులకు ఉన్న సమస్యలను పరిష్కార దిశగా ముందుకు పోవాలని అంతేకాకుండా సుప్రీంకోర్టు ఇచ్చిన జీవో మేరకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి కనీస వేతనం ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ లను అమలు చేయాలని నాణ్యత కలిగిన యూనిఫాం ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరం ఉ ందని వారు ఆశా కార్మికులకు పిలుపునిచ్చారు 22వ తేదీన జరగబోయే కార్యక్రమానికి బద్వేల్ నియోజకవర్గం ఆశా కార్మికులందరూ పాల్గొని ఈ ధర్నాని జయప్రదం చేయాలని వారు తెలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ ఏఐటీయూసీ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మరియమ్మ శాంతమ్మ ఆశా వర్కర్స్ ధనమ్మ శ్యామల వెంకటసుబ్బమ్మ లక్ష్మీదేవి నవమ్మ తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు,

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# భూ కబ్జా చేయాలంటే భయపడేలా చేస్తా..

### గుజరాత్‌లోని చట్టాన్ని తెస్తా : ఏపీ సీఎం చంద్రబాబు




అమరావతి : గత ప్రభుత్వం ఐదేళ్లలో సహజ వనరులను దోపిడీ చేశారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. భూములు, ఖనిజాలు, అటవీ సంపదను దోచేశారని చెప్పారు. గత ప్రభుత్వ భూదందాలు, సహజవనరుల దోపిడీపై చంద్రబాబు సోమవారం శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. భవిష్యత్తులో భూకబ్జా చేయాలంటే భయపడేలా చేస్తామని హెచ్చరించారు. భూములు, ఆస్తులు కబ్జాలకు గురైతే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడా తెస్తామన్నారు.గత ప్రభుత్వం ఖనిజ సంపదను దోచేసిందని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. వైసీపీ నేతలు అడవులను సైతం ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఇళ్ల స్థలాల పేరుతో భూదోపిడీకి పాల్పడ్డారన్నారు. ఇష్టానుసారం భూములను ఆక్రమించారని విమర్శించారు. రీసర్వే పేరుతో భూముల హద్దులు మార్చేశారని.. విశాఖ మాజీ ఎంపీ హయగ్రీవ భూములు కాజేశారని ఆరోపించారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరులో భూకబ్జాలకు పాల్పడ్డారని అన్నారు. ఇళ్ల నిర్మాణం పేరుతో వైసీపీ నేతలు దందాలు చేశారని చంద్రబాబు అన్నారు. పంచభూతాలను సైతం మింగేశారని విమర్శించారు. వైసీపీ ఆఫీసుల కోసం ప్యాలెస్‌లు కట్టారని విమర్శించారు.ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఒక పరాకాష్ట అని చంద్రబాబు నాయుడు అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో భూదోపిడీకి కుట్రలు పన్నారని ఆరోపించారు. రామానాయుడు స్టూడియో భూములు కొట్టేసేందుకు విఫలయత్నం చేశారని అన్నారు. వృద్ధాశ్రమాలను కూడా వదిలిపెట్టలేదని తెలిపారు. వృద్ధాశ్రామానికి ఇచ్చిన హయగ్రీవ ల్యాండ్స్‌ను కూడా కొట్టేశారని అన్నారు. దస్పల్లా భూములను కొట్టేసి ఇళ్లు నిర్మించారని అన్నారు. మాజీ ఎంపీ ఎంవీవీ అనేక భూ అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. ఒంగోలులో నకిలీ పత్రాలతో రూ.101 కోట్ల ఆస్తి కాజేసేందుకు యత్నించారని అన్నారు. ఒంగోలు భూకబ్జాలపై కేసులు నమోదు చేసి విచారణ చేపట్టామని చెప్పారు.తిరుపతి, రేణిగుంటలోని మఠం భూములను కొట్టేశారని చంద్రబాబు తెలిపారు. తిరుపతి జిల్లాలో భూ అక్రమాలకు లెక్కే లేదని అన్నారు. 22-ఏ పెట్టి భూ అక్రమాలు చేశారని అన్నారు. చిత్తూరులో 782 ఎకరాలు కాజేసేందుకు ప్రయత్నించారని చెప్పారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చర్యలు చేపట్టానని తెలిపారు. పుంగనూరులో 982 ఎకరాల పేదవారి అసైన్డ్ భూములకు పట్టాలు చేయించుకున్నారని అన్నారు. హౌసింగ్ కాలనీ ఎక్కడ రావాలో వైసీపీ నేతలే నిర్ణయించేవారని.. ముందే స్థలం కొని.. అనేక రెట్ల పరిహారం కొట్టేసేవారని తెలిపారు. గ్రామాల్లో ఉండే ఖాళీ భూములను ఆక్రమించారని విమర్శించారు. నివాసయోగ్యం కాని ఆవ భూములను కేటాయించారని చెప్పారు. అక్రమంగా భవనాలు కట్టేశారని.. ప్రశ్నించే వారిపై దాడులు చేశారని తెలిపారు. 13,800 ఎకరాలను వైసీపీ నేతలకు ధారాదత్తం చేశారని.. తక్కువ ధరకు 40 వేల ఎకరాలను అప్పగించారని అన్నారు. అధికారులను బెదిరించి భూములకు పట్టాలు తెచ్చుకున్నారని విమర్శించారు. భూహక్కుపత్రం పేరుతో ప్రచారానికి రూ.13 కోట్లు ఖర్చు చేశారని.. భూముల రీసర్వే పేరుతో పట్టాలపై జగన్ చిత్రం ముద్రించుకున్నారని మండిపడ్డారు.ల్యాండ్ టైటిలింగ్ చట్టం మేరకు ప్రైవేటు వ్యక్తులను నియమించవచ్చని చంద్రబాబు తెలిపారు. ఎంతో అహంభావంతో ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చారని విమర్శించారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం దురుద్దేశాలను ప్రజలు గ్రహించారని అన్నారు. ఒకసారి భూములను చెక్ చేసుకోవాలని ప్రజలను కోరారు. భవిష్యత్తులో భూకబ్జా చేయాలంటే భయపడేలా చేస్తామని హెచ్చరించారు. భూములు, ఆస్తులు కబ్జాలకు గురైతే ప్రభుత్వానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. గుజరాత్‌లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టం ఇక్కడా తెస్తామన్నారు. తాము భూమి యజమానులని కబ్జాదారులే నిరూపించుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

# ఎంత ఎదిగినా ఒదిగి ఉండాల్సిందే

### గత ప్రభుత్వంలో రోడ్డుపైకి రావాలంటేనే భయం
### చంద్రబాబును జైల్లో పెట్టారు...ఇసుకను దోపిడీ చేశారు
### జనసేన విజయం కోసం పాటుపడ్డ వారికి అండగా నిలవాలి
### ప్రజాప్రతినిధులు అవగాహనతో ముందుకు సాగాలి
### జనసేనాని పవన్ కళ్యాణ్ హెచ్చరిక



గుంటూరు,జూలై15: వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డుపైకి రావాలంటే భయమేసే పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం. ఇంట్లో వాళ్లపై కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశామని అన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ప్రతినిధుల భేటీలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరు చూశాం. సుదీర్ఘ అనుభవం, సీఎంగా పనిచేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని అన్నారు. నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన అవసరం లేదు. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం చేశాం. జనసేన తీసుకున్న మంత్రి పదవులు కూడా ప్రజలతో నిత్యం సంబంధం ఉన్నవి. మన పార్టీ ఎంపీలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఎంత సాధించినా తగ్గి ఉ ండటం అవసరం. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఇలాంటి మెజార్టీ రాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతో అన్నారు. వైకాపా వాళ్లు మనకు ప్రత్యర్థులు మాత్రమే, శత్రువులు కాదు. చేతగాక కాదు.. కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిది కాదు. వైకాపా చేసిన తప్పులు మనం చేయకూడదని అన్నారు. అలాగని వాళ్లు చేసిన తప్పులు సహించేదిలేదు.. చట్టపరంగా చర్యలు ఉంటాయి. జనసేన తరఫున పోటీ చేసిన మొత్తం 21 మందిని గెలిపించారు. పోటీ చేసిన చోటే కాదు.. చేయని చోట్లా వీర మహిళలు, జనసైనికులు తీవ్రంగా పోరాడారు. బాధ్యతలు మోసే ప్రతిఒక్కరికీ నేను అండగా ఉంటానని అన్నారు. జనసైనికులు, వీర మహిళలు నావైపు బలంగా నిలబడ్డారు. ఎలాంటి పదవి ఆశించకుండా పోరాడారు. ఊహించని మెజారిటీతో గెలవడం గొప్ప విషయం. పంచాయతీల్లో బ్లీచింగ్‌కు కూడా డబ్బులు లేవు. ఏడీబీ ద్వారా నిధులు తెచ్చేందుకు మాట్లాడుతున్నాం. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నేను ప్రధాని మోదీని ఇప్పటివరకూ ఏం అడగలేదు. ఇప్పుడు రాష్ట్రం కోసం అడుగుతా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా. రైల్వే జోన్ ఏర్పాటు గురించి, 25 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతా అని పవన్ తెలిపారు. పార్టీని అంచెలంచెలుగా పెరిగేలా చేయడంలో పవన్ చాలా ఓపికతో.. వ్యూహంతో వ్యవహరించారని మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ తరపున గెలిచిన ప్రజా ప్రతినిధులను అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సత్కరించారు. ముందుగా మంత్రి నాదెండ్లను సత్కరించారు. ప్రజా ప్రతినిధులకు శాలువా కప్పి, గిఫ్ట్ గా కూరగాయలు అందించి పవన్ సన్మానించారు. అనంతరం పవన్ కళ్యాణ్‌ను జనసేన ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వంలో ఉన్నామని... మిత్రపక్షాలతో సమన్వయంతో వెళ్లాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బంది.. మచ్చ రాకుండా అందరూ పని చేయాలని మంత్రి సూచించారు. పదవులు మనకొచ్చాయి.. కానీ మన కోసం పని చేసిన జనసైనికులు, వీర మహిళలను మరువద్దు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి. పార్టీ మీద, ప్రభుత్వం మీద దుష్ప్రచారం మొదలు పెడతారు.. తిప్పి కొట్టాలి. కూటమి ప్రభుత్వం అమలు చేసే పథకాలు.. అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలి. నిజాయితీగా పని చేయాలి. గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో దోపిడీ చేసింది. త్వరలో క్రియాశీల సభ్యత్వాన్ని ప్రారంభించనున్నాం. గతంలో తక్కువ సంఖ్యలోనే క్రియాశీలక సభ్యులను చేర్పించాం. ఇప్పటి వరకు సుమారు కార్యకర్తలకు ఆర్థిక సాయం కింద రూ. 18 కోట్లు అందించామని చెప్పుకొచ్చారు.ప్రభుత్వంలో ప్రతి జనసైనికుడూ భాగస్వామే అని తెలిపారు.ప్రభుత్వం విడుదల చేసే శ్వేత పత్రాలపై అవగాహన పెంచుకోవాలని.. ప్రజలకు వివరించాలన్నారు.ఇది మన ప్రభుత్వమని.. పార్టీకి.. పవన్‌కు మంచి పేరు వచ్చే విధంగా పని చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ టీం అంటే ఇదీ అని అందరూ గొప్పగా చెప్పుకునేలా పని చేయాలన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు సైలెంటుగా ఓటేశారని.. ఎన్నికల ముందు వరకు ఏ మాత్రం బయటపడని ప్రజలు.. ఎన్నికల్లో తామేంటో చూపించారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# తనపై బురదజల్లే వారిని వదిలిపెట్టం

### ఆదివాసీ మహిళా అధికారిణితో సంబంధాలా
### మీడియా ప్రతినిధుల తీరుపై విజయసాయి మండిపాటు



విశాఖపట్నం,జూలై15 : క్రమపద్ధతిలో తనపై కుట్రలు చేస్తున్నారని వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి ఆరోపించారు. కొన్ని మీడియా ఛానళ్లు.. ఆదివాసీ మహిళా అధికారిణితో సంబంధాలు అంటగట్టి అవాస్తవాలను ప్రసారం చేశాయన్నారు. నిరాధార ఆరోపణలు చేశారని ఆక్షేపించారు. పలువురు మీడియా ప్రతినిధులను పేరు పెట్టి హెచ్చరించారు. ఆయా ఛానళ్లపై ఫిర్యాదు చేస్తానని.. తనపై బురదచల్లే వారిని వదిలి పెట్టబోనని వ్యాఖ్యానించారు. విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయసాయి రెడ్డి మాట్లాడారు. ఆదివాసీ ఆడబిడ్డను బజారుకీడ్చి నా వ్యక్తిత్వంపై కుట్ర పన్నారు. గత మూడు రోజులుగా ట్రోల్ చేశారు. ఆరోపణలు చేసే ముందు వివరణ తీసుకోవాలి. అలా చేయకుండా అవాస్తవాలు టెలికాస్ట్ చేయడం ఘోర తప్పిదం. వారితో ఎలా క్షమాపణలు చెప్పించాలో తెలుసు. ప్రతిపక్షంలో ఉన్నారు.. ఏం చేస్తారు అనుకోవద్దు. దీనిపై పార్లమెంట్‌లో ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయడంతో పాటు ప్రైవేటు బిల్లు పెడతా. ఎడిటర్స్ గిల్డ్, మహిళా కమిషన్, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. పరువు నష్టం దావా వేస్తా. గతంలో ప్రజాదర్బార్ నిర్వహించేవాడిని. చాలా మంది తమ సమస్యలపై వచ్చి కలిసేవారు. అలా కలిస్తేనే సంబంధాలు అంటగడతారా? తారతమ్యాలు లేవా? వయసు తెలియదా? సాయిరెడ్డి తండ్రిలాంటివారని స్వయంగా అధికారిణెళి చెప్పింది. నేను కూడా త్వరలోనే నా సొంత మీడియాను ప్రారంభిస్తా. ఇప్పటికే కాలయాపన చేశాను.. మళ్లీ నిర్ణయం తీసుకున్నా. ఈసారి ఎవరు చెప్పినా వినేది లేదు. అందరి దుశ్చర్యలను ఎండగడతానని విజయసాయిరెడ్డి అన్నారు.

# ముచ్చుమర్రి బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించిన హోం మంత్రి

నంద్యాల : జిల్లా ముచ్చుమర్రిలో బాలిక మృతదేహం విషయంలో ఇంకా మిస్టరీ వీడటం లేదు. వారం రోజులైనా ఇంకా బాలిక మృతదేహం ఆచూకీ లభించలేదు. నిందితులు రోజుకోరకంగా సమాధానాలు చెబుతుండటంతో ఈ కేసు పోలీసులకు సవాలుగా మారింది. కాగా, ఈ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ముచ్చుమర్రిలో బాలిక మృతదేహం ఇంకా దొరకలేదని తెలిపారు. డెడ్‌బాడీ కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వెతుకుతున్నాయని చెప్పారు. ఈ క్రమంలోనే బాధిత కుటుంబానికి నష్టపరిహారం ప్రకటించారు. ముచ్చుమర్రి బాధిత కుటుంబానికి రూ.10 లక్షల సాయం ప్రకటించారు.విజయనగరం జిల్లా రామభద్రాపురం మండలంలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచార ఘటనపై వంగలపూడి అనితగ్రాభ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షల సాయం ప్రకటించారు. ఈ డబ్బును బాధిత చిన్నారి పేరుపై ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తామని వెల్లడించారు. ఈ రెండు కేసుల్లో బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని వెల్లడించారు. ఈ ఘటనలపై స్పెషల్ కోర్టు ఏర్పాటుకు సీఎం ఆదేశించారని చెప్పారు. తప్పు చేసింది ఎవరైనా సరే వదిలిపెట్టబోమని హెచ్చరించారు.విజయనగరం జిల్లా రామభద్రాపురం మండలానికి చెందిన ఓ మహిళకు ఇద్దరు కూతుళ్లు. ఆరు నెలల వయసున్న తన చిన్న కూతుర్ని ఊయలలో పడుకోబెట్టి.. ఆమె దగ్గరలోని కిరాణ దుకాణానికి వెళ్లింది. ఇది గమనించిన నార్లవలస గ్రామానికి చెందిన బోయిన ఎరకన్న దొర ఇంట్లోకి వెళ్లి ఆ చిన్నారిపై అత్యాచారం చేశాడు. దీంతో ఆ పాప గట్టిగా ఏడ్చింది. ఇది విన్న చిన్నారి వాళ్ల అక్క అక్కడకు వెళ్లి ఆ దారుణాన్ని చూసింది.వెంటనే కిరాణానికి వెళ్లిన తల్లి దగ్గరకు వెళ్లి జరిగిందంతా చెప్పింది. దీంతో తల్లితో పాటు స్థానికులు అందరూ ఆగ్రహంతో వెళ్లారు. అది గమనినంచిన ఎరకన్న దొర అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం రక్తస్రావమైన చిన్నారిని బాడంగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కి నుంచి మెరుగైన చికిత్స కోసం విజయనగరంలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం చిన్నారి క్షేమంగానే ఉన్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. బొబ్బిలి డీఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా గ్రామానికి వెళ్లి స్థానికుల నుంచి వివరాలను సేకరించారు. అనంతరం నార్లవలసకు వెళ్లి నిందితుడిని అరెస్టు చేశారు.




# ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారం

### అక్రమ తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్
### ఆగస్ట్ 2 వరకు విచారణ వాయిదా

న్యూఢిల్లీ,జూలై 15: ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అక్రమ తవ్వకాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. మరిన్ని వివరాలు కోర్టు ముందుంచేందుకు కొంత సమయం కోరింది. గతంలో అధికారులు దాఖలు చేసిన నివేదికలపై అనుమానాలున్నాయని పేర్కొంది. వాస్తవాలు దాఖలు చేయలేదంటూ మీడియాలోనూ కథనాలు వచ్చాయని గుర్తుచేసింది. నివేదికలన్నీ పునఃపరిశీలించి ఆధారాలతో వివరాలు సేకరిస్తామని తెలిపింది. పూర్తి వివరాలను కోర్టు ముందుంచుతామని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు చెప్పారు. మరోవైపు పూర్తిస్థాయి నివేదిక సమర్పణకు తమకూ సమయం కావాలని కేంద్రం కోరింది. 6 వారాల సమయం కావాలని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటికే తాము 7 జిల్లాల్లో తనిఖీలు జరిపి నివేదికను కోర్టు ముందుంచినట్లు చెప్పింది. మిగిలిన జిల్లాల్లోనూ తనిఖీలు జరిపేందుకు 6 వారాల సమయం కావాలని కోరింది. తమ ఆధారాలు పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ దండా నాగేంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. వాదనలు విన్న జస్టిస్ అభయ్ ఎస్ వోకా ధర్మాసనం విచారణను ఆగస్టు 2కు వాయిదా వేసింది. ఆగస్టు 2 కల్లా ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమాలకు సంబంధించి పిటిషన్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు వచ్చింది. జస్టిస్ అభయ్ ఒకా ధర్మాసనం పిటిషన్‌పై విచారణ జరిపింది. తదుపరి విచారణను ఆగస్టు 2కు ఉన్నతన్యాయస్థానం వాయిదా వేసింది. ఎపీలో ప్రభుత్వం మారిందని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది హుజెఫా అహ్మదీ... సుప్రీంకోర్టుకు తెలిపారు. గత అధికారులు ఇసుక తవ్వకాల్లో పెద్దగా ఉల్లంఘనలు జరగలేదని నివేదిక ఇచ్చారన్నారు. అదే సమయంలో మీడియాలో అందుకు విరుద్ధంగా ప్రసారాలు వచ్చాయని.. అందువల్ల రెండిటినీ పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం సమయం కోరిందని కోర్టుకు తెలిపారు. నివేదికతో పాటు ఉల్లంఘనపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో అఫిడవిట్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# వరుస అల్పపీడనాలు.. ఉరుములు, మెరుపులతో ఏపీలో భారీ వర్షాలు..

అమరావతి : వాయువ్య దానిని ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా తీరంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కి.మీ వరకు విస్తరించి ఎత్తుతో నైరుతి దిశగా వంగి ఉ ంటుంది.సముద్ర మట్టం వద్ద రుతుపవన ద్రోణి ఇప్పుడు జైసల్మేర్, కోట, గుణ, దామోహ్, పెండ్రా రోడ్, సంబల్పూర్, పూరి గుండా వెళుతూ.. ఆగ్నేయ దిశగా వాయువ్య, ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంపై అల్పపీడనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ వరకు విస్తరించి ఉంది.ఒక షీర్ జోన్ లేదా గాలుల కోత సగటు సముద్రానికి ఎగువన 3.1 ఠ 7.6 కి.మీ మధ్య దాదాపు 20ళీఔ వెంబడి విస్తరించి ఎత్తుతో దక్షిణం వైపు వంగి ఉంటుంది. జూలై 19న పశ్చిమ మధ్య దానిని ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంపై వేరొక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. నిన్నటి గంగా పరివాహక పశ్చిమ బెంగాల్ ఠ దానికి ఆనుకుని ఉన్న జార్ఖండ్ ఠ ఓడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో విస్తరించి ఉన్న ఉపరితల ఆవర్తనం నైరుతి దిశగా వంగి ఈరోజు తక్కువగా గుర్తించబడింది.



# సంపాదకీయం

మంగళవారం 16-07-2024

## నివేదికలకే పరిమితమవుతున్న అధ్యయనాలు

నేపాల్‌లో కొండచరియలు విరిగిపడి రెండు బస్సులు నదిలో కొట్టుకుపోయి మొత్తం 65 మంది ప్రయాణికులు కొట్టుకుపోయిన విషాద సంఘటన తెలిసిందే. ఏటా ఈశాన్య భారతంలో కొండచరియలు విరిగిపడడం గ్రామాలు నేలమట్టమై కొన్ని వందల మంది సమాధి కావడం, రోడ్లు విధ్వంసమై ప్రజాజీవనానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడడం కొనసాగుతోంది. ఈ ముప్పు నివారణకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలో అనేక నివేదికలు సూచిస్తున్నా ఆ మేరకు ప్రభుత్వ పరంగా సరైన ప్రయత్నాలు జరగడం లేదు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జిఎస్ఐ) ఈ కొండచరియల ప్రమాదాలపై 2020లో అధ్యయనం నిర్వహించింది.దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్రపాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండల క్వారీ పనులు కొండచరియలు అమాంతంగా విరిగిపడడానికి కారణమవుతున్నాయని జిఎస్ఐ హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి 51% అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరోప్రాంతంగా ఈశాన్య ప్రాంతం ఉంటోంది. ఆరు నెలల పాటు ఈ ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తుంటాయి. ఈ నేపథ్యంలో కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది.నేల స్వభావం పరిశీలించకుండా, పోడు వ్యవసాయం వంటివి నివారించకుండా, కొండచరియల ముప్పును తప్పించే మార్గాలు అన్వేషించకుండా ఎలాంటి అభివృద్ధి నిర్మాణాలు చేపట్టినా ప్రమాదమేనని భౌగోళిక సాంకేతిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటివేవీ పరిగణనలోకి తీసుకోకుండానే 2015లో లంబ్డింగ్ సిల్చార్ బ్రాడ్‌గేజ్ రైల్వే నిర్మాణాన్ని చేపట్టారని పరిశోధకులు తప్పుపట్టుతున్నారు. ఈ రైల్వే నిర్మాణంలో 2022లో 58 చోట్ల గండ్లు పడ్డాయి. జిరిబాం ఇంఫాల్ సెక్షన్‌లో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. కొండచరియలు విరిగిపడే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించడానికి, తగిన మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి 'నేషనల్ ల్యాండ్‌స్లైడ్ ససెప్టిబిలిటీ మేపింగ్' ప్రక్రియను అమలు చేయవలసి ఉంటుందని జిఎస్ఐ సూచిస్తోంది.హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాల తో అత్యధిక సంఖ్యలో చెట్లు కూల్చివేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్యకాలంలో 10.76 మిలియన్ చెట్లు కూలిపోయాయి. అరుణాచల్‌లోని భారీ డిబాంగ్ డ్యామ్ నిర్మాణం కోసం 2.7 లక్షల చెట్లను కూల్చివేశారు. డెహ్రాడూన్‌లో ప్రాజెక్టుల కోసం 11,000 చెట్లను కూల్చివేయడానికి ప్రభుత్వవర్గాలు సిద్ధం కాగా సుప్రీం కోర్టు అడ్డుచక్రం వేసి ఆపగలిగింది. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. దీంతో నేల దృఢత్వం దెబ్బతిని కొండచరియలు విరిగి జారిపడుతున్నాయి. వాటికి చేరువలో నివాసాలు ఉంటే అవి నేలమట్టమవుతున్నాయి. రెండేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా దక్షిణాఫ్రికావరకు తుపాన్లు చెలరేగడానికి హిమాలయాల పర్యావరణానికి సంబంధం ఉందని ఇండో అమెరికా మాన్సూర్ స్టడీ వెల్లడించింది. హిమానీ నదాలు దశాబ్దానికి 30నుంచి 60 మీటర్ల వంతున దాదాపు 10,000 వరకు కుదించుకుపోతున్నాయి.హిమాలయాల్లో ఎక్కువ భాగాన్ని ధ్వంసం చేసిన 2013 నాటి కేదార్‌నాథ్ విషాద సంఘటన నుంచి దేశం సరైన గుణపాఠం నేర్చుకోవడం లేదనిపిస్తోంది. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు లబోదిబోమనడం, ఎంతమేరకు నష్టం జరిగిందో మదింపు చేయడం తప్ప ఈ వైపరీత్యాలకు మూలకారణాలేమిటో వాటిని ఎలా నివారించగలమో అన్న ముఖ్యమైన అంశాలపై ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించడం లేదు. ప్రకృతిపరంగా కొంత వైపరీత్యాలు జరుగుతుండగా, మానవ కల్పిత చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే ప్రకృతికి నష్టం జరుగుతోంది. అలాంటి చర్యలను ప్రభుత్వాలు అడ్డుకోవడం లేదు.ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరిగే ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఆ ప్రభుత్వం తన బడ్జెట్‌లో వైపరీత్యాల నివారణకు మూడోవంతు వెచ్చిస్తోంది.అయినా ఏం లాభం? సరైన ప్రణాళికలు అమలు కావడంలేదు. ముఖ్యంగా రహదార్ల నిర్మాణాల్లో నిబంధనలు పాటించడం లేదు.వాహనాల రాకపోకలు, జనం రద్దీ, నిర్మాణాల విషయంలో సరైన అంచనా వేయాలని 2020 లోనే సుప్రీం కోర్టు నియామక కమిటీ సూచించింది. ఈమేరకు 13 హిమాలయ రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీచేసింది. పర్వత శిఖరాల్లో ఉన్న పట్టణాలు, నగరాల్లో పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో ఆయా ప్రభావాలను అంచనా వేయాలని, అధ్యయనం నిర్వహించి నివేదిక సమర్పించాలని కేంద్ర పర్యావరణ శాఖ కూడా ఆయా రాష్ట్రాలకు గుర్తు చేసింది. పర్వత ప్రాంతాల్లో నేల క్షీణించి కోతకు గురవడం, జోషిమఠ్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో విపరీత పరిణామాలు సంభవించడం చర్చనీయాంశం అవుతున్నాయి. సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై చర్చలు కూడా జరుగుతున్నాయి. హిమాలయ రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టు సౌకర్యాలు కల్పించడం క్లిష్టమైన సమస్య. అందుకనే ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం. పర్యావరణ రంగాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలన్న ఆలోచనతో రవాణా సామర్థ్యాన్ని మితిమీరి పెంచడం మంచిది కాదని పర్యావరణ నిపుణులు గత కొన్నేళ్లుగా హెచ్చరిస్తున్నారు. అయినా నిబంధనలను త్రోసిరాజని రెండు వరసల రోడ్ల డిజైన్ ప్రకారం కొండల్లో రోడ్లను విస్తరించడం ప్రమాదాలకు దారి తీస్తోంది.

## విశాఖ వైసీపీ విలవిల.. ఎక్కడా కనిపించని వైసీపీ నేతలు



విశాఖపట్టణం, జూలై 15 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ నేతలు పూర్తి సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. అధికారంలో ఉండగా రాష్ట్రస్థాయిలో చక్రం తిప్పిన జిల్లా నేతలు? ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. దాదాపు నెల రోజులుగా చాలా మంది లీడర్లు బయటకే రావడం లేదు. తమ ఓటమికి కారణాలేంటనే కనీస సమీక్ష కూడా చేయడం లేదు. ముఖ్యంగా పార్టీ అధికారంలో ఉండగా, మంత్రి పదవులను అనుభవించిన వారు ఎక్కడా కనిపించకపోవడం పార్టీలో హాట్‌టాపిక్‌గా మారుతోంది.విశాఖ జిల్లాలో వైసీపీకి ఎందరో నాయకులు ఉన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉండగా, విశాఖను పరిపాలన రాజధాని చేస్తామని ఎంతో హడావిడి చేసింది. స్థానిక నేతలకు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ పెద్దపీట వేసింది. మాడుగుల మాజీ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు, భీమిలి మాజీ ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాథ్‌లకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించింది వైసీపీ.ఐతే ఈ ముగ్గురూ ఈ ఎన్నికల్లో ఓడినా.. అమర్‌నాథ్ తప్ప, మిగిలిన ఇద్దరూ ఆచూకీ లేకుండా పోయారని క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రుషికొండ ప్యాలెస్‌పై తెగ హడావుడి చేస్తే? అమర్‌నాథ్ తప్ప ఏ ఒక్క వైసీపీ నేత కూడా పల్లెత్తు మాటాడలేదు. దీంతో వైసీపీ ఆత్మరక్షణలో పడిపోవాల్సివచ్చింది. పార్టీ అధికారంలో ఉండగా అధికారం అనుభవించిన నేతలు? ఓటమి తర్వాత సైలెంట్ అవడాన్ని కార్యకర్తలు ఆక్షేపిస్తున్నారు.రాష్ట్రంలో జిల్లాలకు జిల్లాల్లోనే వైసీపీ తుడిచిపెట్టుకుపోగా, విశాఖ జిల్లా మాత్రం ఆ పార్టీకి గౌరవం దక్కేలా రెండు ఎమ్మెల్యే, ఓ ఎంపీ సీటులో గెలిపించారు ఓటర్లు. ఇక ఓ రాజ్యసభ ఎంపీ, ముగ్గురు ఎమ్మెల్సీలు కూడా వైసీపీ తరఫున ఉన్నారు. అంటే రాష్ట్రంలో మరే జిల్లాలోనూ లేనంత సంఖ్యలో ఆరుగురు ప్రజాప్రతినిధులు ఉమ్మడి విశాఖ నుంచి వైసీపీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.కానీ, వీరెవరూ ఎన్నికల ఫలితాల తర్వాత కనిపించలేదు. విశాఖ, అనకాపల్లిలో నిర్మించిన వైసీపీ జిల్లా కార్యాలయాలకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసినా ఏ ఒక్కరూ స్పందించలేదు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తప్ప, మిగిలిన నేతలు అంతా పార్టీ గప్‌చుప్ అన్నట్లే వ్యవహరిస్తున్నారు.జిల్లాలో వైసీపీకి బలమైన నేతలు ఉన్నారని ఇన్నాళ్లు క్యాడర్ మురిసిపోయేవారు. చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్‌కుమార్ గతంలో దూకుడుగా వ్యవహరించి? ఆయా నియోజకవర్గాల్లో సర్వం తామే అన్నట్లు చక్రం తిప్పేవారు. ఐతే పార్టీ ఓడిపోయాక వీరెవరూ కార్యకర్తలను పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రేటర్ విశాఖ కార్పొరేషన్‌తోపాటు జిల్లా పరిషత్‌లోనూ వైసీపీయే అధికారంలో ఉంది. కానీ, ప్రభుత్వం మారిన తర్వాత ఈ పదవుల్లో ఉన్న నేతలు సైతం పార్టీపరమైన పనులకు దూరంగానే ఉంటున్నారు.ఇలా మొత్తం ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసీపీ ముఖ్య నేతలు పత్తాలేకుండా పోవడంపై కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసిన నేతల కోసం తామెంతో త్యాగాలు చేసి.. క్షేత్రస్థాయిలో పోరాడితే.. ఇప్పుడెవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ఇదే అదునుగా అధికార పక్షం టార్గెట్ చేస్తుండటంతో చాలా మంది దిగువ స్థాయి నేతలు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. కష్టకాలంలో అండదండగా నిలవాల్సిన నేతలే తప్పించుకు తిరిగితే తమ పరిస్థితి ఏంటని నిలదీస్తున్నారు. మొత్తానికి నేతల అజ్ఞాత వాసంతో విశాఖ వైసీపీ విలవిల్లాడిపోతోంది.

## జీపీఎస్ పై ఉద్యోగుల ఆగ్రహం

విజయవాడ, జూలై '15 ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు ఊహించని షాక్ తగిలింది. జీపీఎస్ అమలుకు తాజాగా గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన గ్యారెంటీ పెన్షన్ సిస్టమ్ (జీపీఎస్) అమలపై రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే దీనిపఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. సీపీఎస్, జీపీఎస్‌ను సమీక్షంచి ఆమోదయోగ్యమైన పరిష్కారం చేస్తామని టీడీపీ మ్యానిఫెస్టోలో పేర్కొన్న చంద్రబాబు, అధికార బాధ్యలు చేపట్టిన నెలకే గెజిట్ విడుదల చేయడమేంటనీ ప్రశ్నిస్తున్నాయి. 2023 అక్టోబర్ 20 నుంచే అమలులోకికంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులను ఆంధ్రప్రదేశ్ గ్యారెంటీ పెన్షన్ సిస్టమ్ (ఏపీజీపీఎస్)లోకి తీసుకొస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాత్రి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2023 అక్టోబర్ 20 నుంచే జీపీఎస్ అమలులోకి వస్తుందని గెజిట్‌లో పేర్కొంది. జీపీఎస్ చట్టం-2023లోని చాప్టర్ 1లోని సెక్షన్ 1, సబ్ సెక్షన్ (3) ప్రకారం ఈ గెజిట్ విడుదల చేసినట్లు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ పేరు మీదుగా గెజిట్ విడుదల అయింది.జీపీఎస్‌కి సంబంధించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికార బాధ్యతలు తీసుకున్న జూన్ 12నే జీవో నెంబర్ 54ను విడుదల చేశారు. అయితే ఈ జీవోను బయటికి రాలేదు. శుక్రవారం విడుదల చేసిన గెజిట్‌లో జూన్ 12వ తేదీనే జీవో నెంబర్ 54 విడుదల చేశామని పేర్కొన్నారు.2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీపీఎస్‌ను రద్దు చేస్తానని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. కానీ సీపీఎస్‌ను రద్దు చేయలేదు. దీంతో సీపీఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) అమలు చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు పోరాటానికి సిద్ధమయ్యాయి. 2022 ఫిబ్రవరి 3న విజయవాడలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతృత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కదం తొక్కారు. భారీగా హాజరైన ఉద్యోగ, ఉపాధ్యాయలతో విజయవాడలో ప్రభంజనం సృష్టించారు. దీంతో దిగొచ్చిన ఏపి ప్రభుత్వం సీపీఎస్‌పై కమిటీ వేసేందుకు సిద్ధపడింది. ఈ క్రమంలోనే ఉద్యోగులు, ఉపాధ్యాయల మధ్య విభజనకు కూడా ప్రభుత్వం పూనుకుంది. దీంతో ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయలు కన్నెర్ర చేశారు.ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం 2022 ఏప్రిల్ 25న కమిటీ వేసింది. ఈ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బొత్స సత్యనారాయణ, ఆదితమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపింది. అనంతరం ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు సూచిస్తూ నివేదిక ఇచ్చింది. దానికనుగుణంగా సీపీఎస్ స్థానంలో జీపీఎస్ తీసుకొచ్చింది. దీన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాయి.అయితే ఇటీవలే జరిగిన (2024 మే 13న) ఎన్నికల మ్యానిఫెస్టోలో టీడీపీ అధినేతగా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇచ్చారు. ప్రజాగళం పేరుతో విడుదల చేసిన టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి మ్యానిఫెస్టోలో కూడా సీపీఎస్, జీపీఎస్‌పై పునఃసమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి పునఃసమీక్ష చేయలేదు. ఇదే సమయంలో జీపీఎస్ అమలుపై అధికార బాధ్యతలు చేపట్టిన రోజే (జూన్ 12న) జీవో నెంబర్ 54 తీసుకొచ్చారు. సరిగ్గా నెల రోజుల తరువాత శుక్రవారం రాత్రి (జులై 12న) గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. దీనిపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల మండిపడుతున్నాయి. అయితే ఈ గెజిట్ పై ప్రభుత్వంలోని పెద్దలు స్పందించాల్సి ఉంది?!రద్దు చేయాల్సిందేః యూటీఎఫ్ నేతలు డిమాండ్ జీపీఎస్ అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ దుర్మార్గమని, దీన్ని వెంటనే రద్దు చేయాలని ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఇదొక దుర్మార్గమైన చర్యఅని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించడమే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్ష అని తెలిపారు.

## టీడీపీ, వైసీపీ మధ్య మాటలయుద్ధం

విశాఖపట్టణం, జూలై 15 ఉత్తరాంధ్ర అభివృద్ధిపై టీడీపీ, వైసీపీ మధ్య మాటలయుద్ధం సాగుతోంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖలో తమ హయాంలో అభివృద్ధి సాధించిందని తెలుగుదేశం చెబుతుంటే ఉత్తరాంధ్రకు టీడీపీ చేసిందేమీ లేదని వైసీపీ ఆరోపిస్తోంది. తాజాగా ఆ ప్రాంతంలో చంద్రబాబు పర్యటించటం.. కూటమికి అద్భుతవిజయం కట్టబెట్టిన మూడు జిల్లాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వటంతో వైసీపీ నేతలు ఉలిక్కిపడుతున్నారు. గత ఎన్నికల్లో తాను గెలిస్తే.. విశాఖను రాజధానిగా చేయటంతో పాటు అక్కడ నుంచే పాలన చేస్తామన్న జగన్.. ఆ ప్రాంతానికి చేసిందేమీ లేదనేది జనం మాట. రాజధాని అంటూ ప్రకటన చేశారు తప్ప.. అక్కడ అభివృద్ధి ఏదనేది టీడీపీ ఆరోపణ. కాబట్టి ఉత్తరాంధ్రపైనే ఇరుపార్టీల నేతల మధ్య వాగ్వాదం సాగుతోంది.సీఎం హోదాలో తొలిజిల్లా పర్యటనను ఉత్తరాంధ్రలో సీఎం చంద్రబాబు పెట్టుకున్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకం ద్వారా ప్రతి ఎకరానికీ నీరిస్తామని హామీ ఇచ్చారు. అనకాపల్లికి తాగు, సాగు నీరిస్తే తన జన్మ ధన్యం అవుతుందన్నారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలనే సంకల్పంతోనే పని చేస్తున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేసే పనులు ఏ విధంగా జరుగుతున్నాయో.. ప్రజలంతా గమనించాలన్నారు. దీంతో పాటు సీఐఐ సదస్సు, మెడ్‌కో ప్రతినిధులతోనూ భేటీ అయ్యి అభివృద్ధి అంశాలు, పెట్టుబడులపై సీఎం చర్చించారు.ఉత్తరాంధ్రపై చంద్రబాబు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. జగన్‌ను విమర్శించడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధిపై పెట్టాలని సూచించారు. తాము ఉత్తరాంధ్ర కోసం చాలా చేశామని.. టీడీపీ నేతలు మాటలు మాని.. అభివృద్ధి చేసి చూపించాలని అన్నారు.వైసీపీ నేతలపై విమర్శలు మాని.. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని మాజీమంత్రి పేర్ని నాని అన్నారు. గతంలో చంద్రబాబు



ఇచ్చిన హామీలను మర్చిపోయారని.. మళ్లీ అభివృద్ధి అంటూ జనంలోకి వస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా పనులు చేసి చూపించాలంటూ సవాల్ చేశారు పేర్నినాని.మాజీ మంత్రులు పేర్ని నాని, గుడివాడ అమర్నాధ్‌లు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. సోషల్ మీడియాలో వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలపై కౌంటరిచ్చారు బుద్దా వెంకన్న. కూటమి సర్కారు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని.. చెప్పినవన్నీ పూర్తి చేస్తామంటూ కౌంటర్ ఇచ్చారు. ఇచ్చిన హామీలను జగన్ నెరవేర్చలేదు కాబట్టే.. వైసీపీని జనం తిరస్కరించారని.. ఈ విషయాన్ని ఆ పార్టీ నేతలు గుర్తు పెట్టుకోవాలని సూచించారు.మొత్తానికి ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న వైసీపీ నేతలు.. టీడీపీపై విమర్శలు చేయటం ద్వారా ఉనికి చాటుకునే యత్నాలు చేస్తున్నారని రాజకీయవర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి.

## టీటీడీ సేవల్లో పారదర్శకత

తిరుమల, జూలై 15 శ్రీవారి దర్శనంతో పాటు వసతి సేవల్లో మరింత పారదర్శకత తీసుకొచ్చేందుకు టీటీడీ సిద్ధమైంది. దళారుల ప్రమేయం లేకుండా, మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు చర్యలు తీసుకుంది. ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది.భక్తులకు ఆఫ్‌లైన్ (కౌంటర్ సేవలు) మరియు ఆన్‌లైన్ (వెబ్ పోర్టల్) రెండింటిలోనూ అందించే సేవలను అనేక మంది మధ్యవర్తులు భక్తులను మోసం చేసి, భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు టీటీడీ గుర్తించింది. గత ఏడాది కాలంగా ఆన్‌లైన్ లో (రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం, డిప్, వసతి, ఆర్జిత సేవాలు, వర్చువల్ సేవలు మొదలైనవి) మరియు ఆఫ్‌లైన్ లో (ఎస్ ఎస్ డి టోకెన్లు, వసతి) తదితర సేవల బుకింగ్‌లపై ఇటీవల టీటీడీ విచారణ జరిపింది. ఇందులో ఒకే మొబైల్ నంబర్, మెయిల్ ఐడీలు ఉపయోగించి మధ్యవర్తులు బల్క్ బుకింగ్ పొందినట్లు విచారణలో తేలింది.ఈ ఏడాది తిరుమలలో కరెంట్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌తో 110 గదులు, 124 బుకింగ్స్ సంబంధించి 12కు పైగా గదులు పొందినట్లు అధికారుల విచారణలో నిర్ధారణ అయింది. అదేవిధంగా ఆన్‌లైన్ బుకింగ్‌లో ఒకే మొబైల్ నంబర్‌ను ఉపయోగించి 807 వసతి బుకింగ్‌లు, ఒకే ఇమెయిల్ ఐడిని ఉపయోగించి 926 వసతి బుకింగ్‌లు చేసినట్లు తేలిందిఒకే మొబైల్ నంబర్‌ని ఉపయోగించి ఒక సంవత్సరంలో 1,279 డిప్ రిజిస్ట్రేషన్‌లు, ఒకే మెయిల్ ఐడిని ఉపయోగించి ఒక సంవత్సరంలో 48 డిప్ రిజిస్ట్రేషన్‌లు, ఒకే ఐడి ప్రూఫ్‌ని ఉపయోగించి 14 ఎస్ ఎస్ డి సర్వ సర్వదర్శనం టోకెన్‌లు పొందినట్లు టీటీడీ విచారణలో గుర్తించారు.విచారణలో కీలక అంశాలు వెలుగు చూడటంతో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అందిస్తున్న సేవలలో పారదర్శకతను మరింతగా పెంచేందుకు సిద్ధమైంది. ఈ సేవలను మరింత మెరుగుపరిచి ఆఫ్‌లైన్‌లో మరియు ఆన్‌లైన్‌లో టికెట్లు పొందే దళారులు మరియు మధ్యవర్తులపై చర్యలు చేపట్టింది.ఇందులో బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్ నంబర్‌లు, మెయిల్‌లు మరియు ఐడి ప్రూఫ్‌లను టీటీడీ రద్దు చేసింది. ఫేక్ మొబైల్ నెంబర్లు, మెయిల్ ఐడిలు, ఐడి ప్రూఫ్ లు ఉపయోగించి ఇప్పటికే బుక్ చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతించబడవు. బుకింగ్ రద్దు అయినట్లు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు తెలియజేయబడుతుంది.నిజమైన యాత్రికులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్‌ను ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టీటీడీ కార్యాచరణ రూపొందిస్తుంది. దళారులు ఫేక్ మొబైల్, మెయిల్, ఐడి ప్రూఫ్‌లను ఉపయోగించి చేసిన బుకింగ్‌లపై కఠినమైన ఆంక్షలు విధించారు. సరైన ధృవీకరణ కోసం ఆధార్ సేవలను ఉపయోగించేలా కూడా ప్రయత్నాలు చేపడుతున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటనలో తెలిపింది.

## మెట్రో ప్రాజెక్టు లో కదలికలు

విశాఖపట్టణం, జూలై 15 విశాఖవాసులకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శుభవార్త అందించింది. ఇటీవల విశాఖలో పర్యటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలోనే విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులో కొంత కదలిక వచ్చింది. విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నడుం బిగించింది. ఈ క్రమంలోనే విశాఖ పర్యటనలో మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి గతంలో నిర్ణయించిన డిజైన్లకు అధికారులు కొన్ని మార్పులు చేయనున్నారు. విశాఖలో ఎన్‌హెచ్‌ఏఐ నిర్మించే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల ఆధారంగా మెట్రో డిజైన్లు ఉండేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఏఐతో సమన్వయం చేసుకును ముందుకు వెళ్లేందుకు వీలుగా అధికారులు ప్రణాళికలు చేస్తున్నారు.విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి సీఎం చంద్రబాబు పర్యటన అనంతరం కదలిక వచ్చింది. మెట్రో రైలుకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టు నివేదిక -డీపీఆర్‌లోనూ కొన్ని మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు.. మెట్రో పనుల్ని ముందుకు తీసుకువెళ్లాలన్న తన ఆలోచనలను ఏపీ మెట్రోరైలు కార్పొరేషన్ ఎండీ యూజేఎం రావుకు తెలిపారు.ఇక నగరంలో ట్రాఫిక్‌ను తగ్గించేందుకు పలుచోట్ల ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఎన్‌హెచ్‌ఏఐ ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వాటిని నిర్మించిన తర్వాత మెట్రో నిర్మిస్తే ఇబ్బందులు తలెత్తవచ్చన్న అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎన్‌హెచ్‌ఏఐకి, మెట్రో రైలుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణాలు చేపట్టాలని అధికారుల సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం విశాఖలో 12 ఫ్లై ఓవర్లు నిర్మించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ డీపీఆర్ సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే కొన్ని ప్రాంతాల్లో పిల్లర్ల చుట్టుకొలత పెంచడం, కొన్ని అదనంగా నిర్మించడం, వంతెనల పొడవు, వెడల్పుల్లోనూ కొన్ని మార్పులు చేయనున్నారు. అయితే అధికారుల సమావేశం తర్వాత త్వరలోనే వాటిపై స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయి.2017 లోనే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు ప్రీబిడ్ సమావేశాన్ని నిర్వహించింది. 2018 లోనే అర్హత కలిగిన 5 సంస్థలు మెట్రో రైలు నిర్మాణానికి ఆసక్తి చూపాయి. ఎస్సెల్ ఇన్‌ఫ్రా కన్సార్టియం ఫైనాన్షియల్ అనే సంస్థ బిడ్ దాఖలు చేయగా.. ప్రాజెక్టు పట్టాలెక్కే సమయానికి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు రావడం.. అప్పుడు చంద్రబాబు ఓడిపోవడంతో అది అక్కడే ఆగిపోయింది. తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. అంతకుముందు పిలిచిన టెండర్లతో పాటు డీపీఆర్‌ను రద్దు చేసి మళ్లీ కొత్తగా మొదలు పెట్టారు. తెలుగుదేశం ప్రభుత్వంలో 46 కిలోమీటర్లతో మొదట దశ మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తిచేయాలని నిర్ణయించగా.. తర్వాత వైసీపీ సర్కార్ దాన్ని అనకాపల్లి నుంచి భోగాపురం వరకు 140.13 కిలోమీటర్లకు పెంచింది.

## తిరుమల శ్రీవారి ని దర్శించుకున్న అమరావతి రైతులు

తిరుమల,ఏపీలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం, అమరావతి ఉద్యమ ఆకాంక్షలు నెరవేరడంతో అమరావతి రైతులు కృతజ్ఞత పాదయాత్ర చేపట్టారు. శ్రీవారి దర్శనార్థం అలిపిరి నడకమార్గం నుంచి తిరుమలకు బయలుదేరారు. గత నెల 24న అమరావతి వెంకటపాలెం నుంచి వీరు పాదయాత్ర ప్రారంభించారు. 30 మంది రైతులు 17 రోజులుగా 433 కిలోమీటర్ల దూరాన్ని ప్రయాణించి శనివారం తిరుపతికి చేరుకున్నారు. ఆదివారం అలిపిరి కాలిబాటలో తిరుమలకు చేరుకొని స్వామివారికి మొక్కులు చెల్లించనున్నారు. సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల ప్రకటనను వ్యతిరేకిస్తూ అమరావతి రైతులు న్యాయస్థానం టూ దేవస్థానం పాదయాత్రను విజయవంతంగా సాగించిన విషయం తెలిసిందే.

# శాంతి విషయంలో ఎంపి విజయసాయి రెడ్డి స్పందన

## ప్రతిష్ట దిగజార్చిన వారిని వదలను

విజయవాడ,దేవాదాయా శాఖ అధికారిణి శాంతి విషయంలో ఎంపి విజయసాయి రెడ్డి స్పందించారు. మీ ఇంట్లో మీ అమ్మకు మీ చెల్లికి మీ తోబుట్టువుకో జరిగితే ఇలాగే అల్లరి చేస్తారా అని ప్రశ్నించారు. మీ చరిత్ర అంతా తెలుసు. ఎక్కడ నుంచి ఏ స్థాయికి వచ్చారు. అన్ని గుట్టు విప్పుతా . ఒక మహిళను రోడ్డుకి ఈడ్చి డిబేట్లు పెడతారా. ఇది సంస్కారమేనా అని ప్రశ్నించారు. చదువు రాని వాళ్ళు ఛానల్ పెడుతుంటే చదువుకొని ఎంపీ నైన నేను పెట్టలేనా. త్వరలోనే ఛానల్ పెడతానని అన్నారు. వచ్చిన నెలలోనే ప్రభుత్వం అరాచకాలు సృష్టించి భయభ్రాంతులకు గురిచేస్తుంది. మీ తాటాకు చప్పట్లు భయపడను. మధ్యంతర ఎన్నికలు వచ్చినా ఐదు సంవత్సరాల తర్వాత అయినా వైసీపీ అధికారంలోకి వస్తుంది. నా ప్రతిష్టలు దిగజారిచే వారిని వదిలిపెట్టను. నామిద ట్రోల్ చేసిన యూట్యూబ్ ఛానల్, టీవీ ఛానల్ పై హ్యూమన్ రైట్స్, ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్టీ కమిషన్, ప్రెస్ కౌన్సిల్, ట్రైబల్ కమిషన్, పార్లమెంటు వరకు పోతానని అన్నారు. బుద్ధి లేనివాడు ఎవడైనా తండ్రి వయసున్న నాకే ఒక ఆదివాసి మహిళను అంటగడతారా. పార్లమెంట్లో వంశీకృష్ణ పై ప్రివిలేజ్ మోషన్ వేస్తా. బుద్ధిలేని ఎండోమెంట్ కమిషనర్ కమిషనర్ కు ఎంక్వయిరీ చేయమని లెటర్ ఇస్తే దాన్ని మీడియాకు ఎలా ఇస్తారు. ఇది కుట్రలో భాగంగానే జరిగిందని ఆరోపించారు.

# వరుస సెలవులతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

శ్రీశైలం నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తుల రద్దీ భారీగా పెరిగింది వరుస సెలవులు నేపద్యంలో పైగా సోమవారం కూడ కావడంతో భక్తులు భారీగా క్షేత్రానికి తరలివచ్చారు. దీనితో క్షేత్రమంత భక్తజనంతో సందడి నెలకొంది. భక్తులు వేకువజామున నుండే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల దర్శనార్థమై క్యూలైన్స్ లో దర్శన కంపార్టుమెంట్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానికి సుమారు 6 గంటల సమయం పడుతుంది. మరోపక్క భక్తులు శ్రీస్వామి అమ్మవారి రుద్రాభిషేకం, కుంకుమార్చన తదితర అభిషేకార్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్నారు. అయితే భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ క్యూలైన్లలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకునేలా ఆలయ ఈవో పెద్దిరాజు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.దర్శనార్థమై క్యూలైన్లు,కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు ఎప్పటికప్పుడు అల్పాహారం,పాలు,బిస్కెట్స్ మంచినీరు అందిస్తున్నమని ఆలయ ఈవో పెద్దిరాజు తెలిపారు..

# కృష్ణా జిల్లాను ముంచెత్తిన ముసురు

విజయవాడ ,ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ముసురు ముంచేస్తోంది. ముఖ్యంగా విజయవాడ నగరంతో పాటు నందిగామ జగ్గయ్యపేట తిరువూరు మైలవరం ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తున్నాయి. జిల్లాల్లో మోస్తారు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఎడితెరిపి లేన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురవడంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి . విజయవాడలోని దుర్గగుడి కొండ చర్యలు వర్షానికి నాని విరిగి పడడంతో అధికారులు ఘాట్ రోడ్లు మూసివేశారు. గంపలగూడెం మండలం వెనిగడపలో తోటమల గ్రామాల మధ్య ఉన్న కట్టలేరు వాగు పై నుంచి వరద నీరు ప్రవహిస్తుంది. వరద నీరు ప్రవహించడంతో సుమారు 20 గ్రామాలకు పైగా రాకపోకలు నిలిచిపోయాయి. రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు కట్టలేరు వద్ద ఇరువైపులా భారీ గేట్లు ఏర్పాటు చేశారు.

# ఫార్మాసిటీలో మత్స్యకారలకు రావలసిన ఉద్యోగ నియామకాలు, ప్యాకేజీ పక్రియను వెంటనే ప్రారంభించాలి

పరవాడ,అనకాపల్లి జిల్లాలో , పరవాడ మండలంలో ఉన్న ఫార్మాసిటీలో మత్స్యకారలకు రావలసిన ఉద్యోగ నియామకాలు, ప్యాకేజీ పక్రియను వెంటనే ప్రారంభించాలని ఆ గ్రామ సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా నాయుకులు మాట్లాడుతూ ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయితీలో సుమారు పది వేల మంది మత్స్యకారులు నివసిస్తున్నారని అందరూ చేపల వేట జీవనాధారంగా బ్రతుకుతున్నారని అన్నారు. చేపల వేట తప్ప వేరే ఆధారము లేకపోవడంవలన జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ ఏర్పాటు చేసిన తరువాత, ఫార్మాసిటీ పైపులైన్లు జీవనాధారము అయిన సముద్రం మరియు ఉప్పుటేరులోకి వేయడం వలన ఆ పైపులైన్ల వల్ల సముద్రజలాలు కలుషితమై చేపలు, రొయ్యలు, పీతలు తదితర సముద్ర జీవరాశులు నాసనం అయిన కారణముగా పలు దఫాలు మత్స్యకారులు కాలుష్య నియంత్రణ అధికారులకు పిర్యాదులు చేయడం జరిగింది. 2012వ సంవత్సరములో ఫార్మాసిటీ వద్ద మత్స్యకారులు పెద్ద ఎత్తున వంటవార్పు, మహాధర్నా చేయడం జరిగింది. అందుకు విశాఖపట్నం జిల్లా కలెక్టరు స్పందించి ఫార్మా కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి మత్స్యకారులకు 500 మందికి ఉపాధి కల్పించుట కొరకు వ్రాతపూర్వక ఎగ్రిమెంటు యిప్పించియున్నారు. తేది 18.09.2018న విశాఖపట్నం జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి వారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఫార్మాసిటీ యాజమాన్యాల అసోసియేషన్ వారికి మొదటి విడతగా 500 మత్స్యకారులకు ఉపాధి కల్పించుట కొరకు మత్స్యకారుల పేర్లను ఎంపిక చేసి కంపెనీలకు సిఫార్స్ చేయడమైనది. తేది 24.12.2018న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఫార్మాసిటీ యాజమాన్యాల అసోసియేషన్ వారు విశాఖపట్నం జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి వారికి లాటరీ పద్ధతిలో 500 మంది మత్స్యకారులకు త్వరలో ఉపాధి కల్పిస్తామని లేఖ వ్రాసారు. నాటి నుండి నేటి వరకు ఫార్మాసిటీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించలేదు. ఉపాధి లేకపోవడం వలన మత్స్యకారులు పలు మార్లు జిల్లా కలెక్టరు గారికి మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. కావున జిల్లా కలెక్టరు పరవాడ ఫార్మాసిటీలో ముత్యాలమ్మపాలెం గ్రామానికి చెందిన 500 మంది మత్స్యకారులకు హైకోర్టు తీర్పుకు నెం .15914 నీట 2023, లోబడి జవహర్ లాల్ నెహ్రూ ఫార్మా కంపెనీలలో ఉద్యోగ నియామకాలు మరియు ప్యాకేజీ పక్రియ ప్రారంభించవలసిందిగా గ్రామ సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు మరియు గ్రామ మత్స్యకార నాయకులు జీల్లా కలెక్టర్కు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (స్పందన ) లో కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు ,మాజీ ఎంపిటీసి చింతకాయల అమ్మోరు ,మత్స్యకార నాయకులు అర్జిల్లి సోంబాబు,చింతకాయల రమణమూర్తి ,చింతకాయల ముత్యాలయ్య,బొంది రంగారావు ,కోవిరి తాతారావు తదితర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

# ఆ మంత్రి పదవిపై ఆశలు

విజయవాడ, జూలై 15 ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు? ఏది చేసినా దానికో లెక్క ఉంటుంది? డిప్యూటీ సీఎం పవన్ సినీ డైలాగ్ నాకో లెక్కుంటుంది? గుర్తు చేసేలా చంద్రబాబు యాక్షన్ ఎప్పుడూ సస్పెన్స్‌గానే ఉంటుంది. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సీఎం చంద్రబాబు? తొలిసారే 24 మందిని తన క్యాబినెట్‌లోకి చేర్చుకున్నారు.సంఖ్యాపరంగా ఏపీ క్యాబినెట్‌లో 25 మందిని చేర్చుకోవచ్చు. కానీ, చంద్రబాబు వ్యూహాత్మకంగా ఒక్క ఖాళీని వదిలేశారు. ఇలా ఆ ఒక్కటి ఎందుకు భర్తీ చేయలేదని మంత్రివర్గం కొలువుదీరిన నుంచి ఇప్పటివరకు తెలుగు తమ్ముళ్ల చెవులు గొణుక్కుంటున్నారు. ఇక మంత్రి పదవులు రాని లీడర్లు అయితే తమ కోసమే ఆ ఖాళీ ఉంచేశారని ఆశతో కాలం గడిపేస్తున్నారు. కానీ, బాబు వ్యూహం ఏంటో ఎవరికీ అంతుచిక్కడం లేదు.క్యాబినెట్‌లో ఒక్క ఖాళీ వదిలేయడంతో ఇటు టీడీపీ? అటు మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ నుంచి ఆశావహులు మంత్రి పదవిపై భారీ ఆశలు పెట్టుకుంటున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఆశావహుల లెక్క చెప్పమంటే వన్ ఈస్ హండ్రెడ్ అబౌ అన్నటుగా? వంద మందికి పైనే మంత్రి పదవి కోసం కలలు కంటున్నారు. ఇందులో ఎమ్మెల్యేలతోపాటు కొందరు ఎమ్మెల్సీలు.. ఎమ్మెల్సీ హామీతో ఎన్నికల్లో గట్టిగా పనిచేసిన సీనియర్లు ఉన్నారు. దీంతో చంద్రబాబు క్యాబినెట్ బెర్త్‌ను ఎప్పుడు పూర్తిస్తారా? అని అంతా ఎదురుచూసేలా ఆ ఒక్క ఖాళీ ఊరిస్తోంది.చంద్రబాబు రాజకీయ చాణక్యుడు. ఆయన రాజకీయం ఎవరికీ ఒక పట్టాన అర్థం కాదు. ఆయన అన్ని మంత్రి పదవులూ ఇచ్చేసి మరీ ఒక్క బెర్త్‌ని అలా ఉంచడం దేనికి సంకేతం మంటూ మరికొంతమంది నేతలు చర్చించుకుంటున్నారు. అసలు ఎవరి కోసం ఆ ఒక్క బెర్త్‌ను పెండింగ్‌లో ఉంచారనేది ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వానికి 164 మంది సభ్యుల బలం ఉంది. ఇందులో 24 మంది ఇప్పటికే మంత్రులుగా ఉన్నారు. మరికొందరికి ప్రభుత్వ చీఫ్‌విప్, విప్ పదవులు కట్టబెట్టనున్నారు. ఐతే ఖాళీగా ఉన్న ఒక్క మంత్రి పదవిపై పలువురు సీనియర్లు కన్నేశారు. సీఎంపై ఒత్తిడి పెంచేందుకు రకరకాల మార్గాల ద్వారా ప్రయత్నిస్తున్నారు.అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు చాలా మంది మంత్రి పదవి కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా నుంచి ప్రస్తుతం మంత్రి అచ్చెన్నాయుడు ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆ జిల్లా నుంచి కాళింగ సామాజిక వర్గానికి చెందిన కూన రవికుమార్ కూడా బెర్త్ ఆశిస్తున్నారు. అదేవిధంగా విజయనగరం నుంచి కళావెంకటరావు, విశాఖ నుంచి గంటా శ్రీనివాసరావు మంత్రి చాన్స్ రాకపోదా? అనే ఆశతోనే కాలం గడుపుతున్నారు.

ఉభయ గోదావరి జిల్లాల నుంచి?ఇక ఉభయ గోదావరి జిల్లాల నుంచి ఇప్పటికే ఎక్కువ మందికి ప్రాధాన్యం కల్పించగా, సీనియర్ నేత రఘురామకృష్ణంరాజు, చింతమనేని ప్రభాకర్ తమ వంత ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు కృష్ణా గుంటూరు జిల్లాల నుంచి దేవినేని ఉమా, మండలి బుద్ధప్రసాద్, ధూళిపాల్ల నరేంద్ర, ఆలపాటి రాజా కూడా గుర్తింపు కోసం తహతహలాడుతున్నారు.ఉమా, రాజా పొత్తుల్లో తమ సీట్లను త్యాగం చేశారు. వీరికి ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని హామీ ఇస్తున్నారు. ఈ ఇద్దరూ మంత్రి పదవి కోసం ఎదురుచూస్తున్నారు. ఇక నెల్లూరు జిల్లాకు చెందిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాయలసీమ ప్రాంతానికి చెందిన కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, కోట్ల జయప్రకాశ్‌రెడ్డి, పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి వంటివారూ అవకాశం ఇవ్వకపోతారా? అన్నట్లే ఎదురుచూస్తున్నారు.ఇదే సమయంలో బీజేపీ, జనసేన కూడా మరో మంత్రి పదవిని ఆశిస్తున్నాయి. ఇంతమందిని ఆశగా ఎదురుచూసేలా చేసిన ఆ ఒక్క ఖాళీ.. సిట్టింగ్ మంత్రులను సైతం భయపెడుతోందట? ప్రస్తుతం క్యాబినెట్‌లో ఉన్న మంత్రుల ఫెర్ఫార్మెన్స్ సరిగా లేకపోతే విస్తరణలో ఊస్టేంగేనని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు సీఎం చంద్రబాబు. దీంతో ఆ ఒక్కఖాళీ ఉండటం వల్ల ఎప్పుడైనా విస్తరణ జరిగే అవకాశం ఉందని? దీంతో తమ పదవి మూన్నాళ్ల ముచ్చటగా మిగిలిపోతుందేమోనని మంత్రులు సైతం ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి సీఎం చంద్రబాబు వ్యూహాత్మకంగా ఉంచిన ఒక్క ఖాళీ అందరినీ అటెన్షన్‌లో పెడుతోందంటున్నారు.

# కుప్పంలో వైసీపీ ఖాళీ...



తిరుపతి, జూలై 15, కుప్పం.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డా..! 1989 నుంచి చంద్రబాబును తిరుగులేని నాయకుడిగా నిలబెట్టిన నియోజకవర్గం. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు గెలిచినా, ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ కుప్పంలో పట్టు కోసం ప్రయత్నం చేసింది. సత్తా చాటేందుకు సర్వశక్తులు ఒడ్డింది. ఇందులో భాగంగానే చిత్తూరు జిల్లాలో చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవా నడిచింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు భారీ మెజారిటీకి గండి కొట్టిన వైసీపీ చంద్రబాబు విజయాన్ని మాత్రం నిలువరించ లేకపోయింది. ఆ తర్వాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ వైసీపీ పట్టు సాధించింది. కుప్పం మున్సిపాలిటీ తోపాటు అన్ని మండలాలపై పట్టు నిలుపుకుంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ ప్రదర్శించాలని భావించిన వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. చంద్రబాబుకు గట్టి పోటీని ఇచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేసింది. ఎన్నో ప్రలోభాలకు ప్రయత్నించింది. అయితే లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యంగా క్యాంపెయిన్ చేసిన టీడీపీ కేడర్ కుప్పంలో వరుసగా చంద్రబాబుకు ఎనిమిదో విజయాన్ని అందించింది. దాదాపు 50 వేల మెజారిటీ తో కుప్పం చంద్రబాబును నాలుగో సారి సీఎంను చేసింది. దీంతో ఒక్కసారిగా కుప్పంలో పొలిటికల్ సీన్ రివర్స్ అయింది.గత 5 ఏళ్లలో కుప్పంలో టీడీపీని ఇరుకునపెట్టేందుకు ప్రయత్నం చేసిన వైసీపీని ముప్పుతిప్పలు పెట్టేందుకు టీడీపీ శ్రేణులకు ఛాన్స్ దొరికింది. రివర్స్ గేమ్ ఆడేందుకు టీడీపీ కేడర్ కూడా సన్నద్ధం అయ్యింది. ఈ నేపథ్యంలోనే కుప్పంలో టిడిపి పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించే ప్రయత్నం చేస్తుంది. అయితే ఇప్పటికే వైసీపీ ముఖ్య నేతలు, సానుభూతిపరులు నెల రోజులుగా కుప్పంకు దూరంగానే ఉండటంతో రివెంజ్ పాలిటిక్స్‌కు ఇంకా పూర్తిగా తెర తీయని పరిస్థితి నెలకొంది. వైసీపీ ఓడిపోయిన తరువాత కుప్పం ముఖం చూడాలంటేనే భయపడే పరిస్థితి ఆ పార్టీ నేతలకు ఎదురైంది. కుప్పంకు రాకుండా దూరం నుంచే పరిస్థితిని అంచనా వేసుకుంటున్న వైసీపీ నేతలు సేఫ్ జోన్ లో ఉండాలని భావిస్తున్నారు. టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.ముఖ్యంగా కుప్పం మున్సిపాలిటీలోని వైసీపీ కౌన్సిలర్లు గంప గుత్తుగా టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు టీడీపీ హై కమాండ్ ను కలిసేందుకు ఆ పార్టీ గేటు ముందు వెయిట్ చేస్తున్నారు. కుప్పం మునిసిపాలిటీ లో 25 వార్డులు ఉండగా ఆరుగురు టీడీపీ కౌన్సిలర్లు ఉండగా, 19 మంది వైసీపీ కౌన్సిలర్లు ఉన్నారు. కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ తోపాటు 11 మంది కౌన్సిలర్లు పసుపు కండువా కలుపుకునేందుకు హై కమాండ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ, గ్రీన్ సిగ్నల్ లేకపోవడంతో వెయిటింగ్ లో ఉన్నారు. మరికొద్ది మంది టీడీపీలో చేరేందుకు అవకాశం వస్తే చాలు అనుకున్నట్లు సైకిల్ పై సవారీకి సిద్ధమైయ్యారు.తెలుగుదేశం పార్టీ హై కమాండ్ వలసలకు తలుపులు తీస్తే పార్టీ పిర్యాయింపులకు సిద్ధంగా ఉన్న వైసీపీ కౌన్సిలర్లు, పార్టీ నేతలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు మూకుమ్మడిగా టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు. అయితే గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో ఇబ్బందులు, దాడులు, కేసులకు గురైన టీడీపీ నేతలు వైసీపీ లీడర్స్ ఎంట్రీకి బ్రేకులు వేస్తున్నారు. అధికారంలో ఉండగా కుప్పంలో టీడీపీ శ్రేణులను అన్ని విధాలా ఇబ్బంది పెట్టిన వైసీపీ నేతలను ఎట్టి పరిస్థితుల్లోనూ చేర్చుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే టీడీపీ వైపు చూస్తున్న కుప్పం మునిసిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ ఆసుపత్రిపై దాడి చేసి రాకను ముందుగానే అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో వైసీపీ నేతలకు టీడీపీలో ఎంట్రీకి ఛాన్స్ లేదన్న సంకేతాన్ని ఇచ్చారు.ఇక కుప్పంలో వైసీపీ నే కనిపించకుండా చేయాలంటే ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులతో పాటు నేతలకు గాలం వేసి తీరాల్సిందేనన్న ఆలోచన కూడా ఆ పార్టీలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో అదే జరిగితే ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు క్యూ కట్టే వైసీపీ నేతల సంఖ్యతో ఆ పార్టీ కుప్పంలో ఖాళీ అవుతుందన్న చర్చ నడుస్తోంది. ఇదే జరిగితే కుప్పంలో రివర్స్ గేమ్ తో వైసీపీ ఇరుకున పడక తప్పదేమో అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

# ఇంకా కనిపించని బాలిక ఆచూకీ

కర్నూలు, జూలై 15 నంద్యా జిల్లా పగిద్యాల మండలం మచ్చుమర్రిలో బాలికపై అత్యాచార ఘటనలో ఇంకా సస్పెన్స్ వీడలేదు. గత6 రోజులుగా మైనర్ మృతదేహం కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నా గుర్తించలేకపోయారు. ఇంకా గాలింపు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే, బాలికపై దారుణానికి ఒడిగట్టిన ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, వారు పూటకో మాట చెబుతూ పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం అప్రోచ్ కాలువలో పడేశామని నిందితులు చెప్పగా.. పోలీసులు మత్స్యకారులు, గత ఈతగాళ్లతో గాలింపు చేపట్టారు. ఎంత జల్లెడ పట్టినా ఫలితం లేకపోవడంతో నిందితులను మరోసారి రహస్య ప్రదేశంలో విచారించారు. రెండు రోజుల క్రితం గ్రామ సమీపంలోని శ్మశానంలో పడేశామని చెప్పగా.. మచ్చుమర్రితో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని శ్మశాన వాటికల్లోనూ గాలింపు చేపట్టారు. తాజాగా, బాలిక మృతదేహాన్ని కృష్ణా నదిలో పడేశామని చెప్పగా.. ఎన్టీఆర్ఎఫ్ బృందాలతో గాలిస్తున్నారు. మైనర్ బాలురుతో సహా వారి తల్లిదండ్రులు పోలీసుల అదుపులో ఉన్నారు. డీఐజీ స్థాయి అధికారి కేసును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు, ఇప్పటివరకూ బాలిక మృతదేహం లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తమ బిడ్డ మృతదేహాన్నైనా తమకు అప్పగించాలని కన్నీటితో వేడుకుంటున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది. బాలికపై అత్యాచార ఘటనను నిరసిస్తూ ఆదివారం గ్రామంలో వీఆర్పీఎస్ నాయకులు ఆందోళన చేశారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాలిక మృతదేహం త్వరగా కనిపెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిద్యాల మండలం మచ్చుమర్రి గ్రామానికి చెందిన ఎనిమిదేళ్ల చిన్నారి గత ఆదివారం వీధుల్లో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటోంది. ఇదే సమయంలో అదే గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు బాలికను ఆడుకుందామని మాయమాటలు చెప్పి ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టారు. వీరి అఘాయిత్యాన్ని భరించలేక బాలిక మృతి చెందగా భయంతో మృతదేహాన్ని ఎత్తిపోతల ప్రాజెక్ట్ దగ్గర కాలువలో పడేశారు. బాలిక ఆచూకీ తెలియక ఆందోళన చెందిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా.. వారు డాగ్ స్క్వాడ్ బృందాలతో పాప కోసం గాలించారు. ఘటనా స్థలంలో ఆధారాలతో ముగ్గురు మైనర్లను అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. బాలికపై అత్యాచారం చేసి చంపేశామని నిందితులు పోలీసు విచారణలో అంగీకరించగా.. వారు చెప్పిన వివరాల ప్రకారం పోలీసులు గాలింపు చేపడుతున్నారు. కాలువలో తీవ్రంగా గాలించినా బాలిక మృతదేహం లభ్యం కాలేదు. ఇప్పుడు కృష్ణా నదిలో సైతం గాలింపు చేపడుతున్నారు. మరోవైపు, ఈ ఘటనపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం తీవ్రంగా స్పందించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు తెలిపారు. అటు, ఈ ఘటన మరువక ముందే విజయనగరం జిల్లాలో మరో దారుణం జరిగింది. ఊయలలో ఉన్న 6 నెలల పసికందుపై తాత వరుసయ్యే వ్యక్తి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. రామభద్రాపురం మండలంలో ఈ ఘోరం జరిగింది. చిన్నారిపై దారుణాన్ని గుర్తించిన తల్లి, గ్రామస్థులు నిందితున్ని పట్టుకునేందుకు యత్నించగా పరారయ్యాడు. చిన్నారికి తీవ్ర రక్తస్రావం జరగ్గా తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించారు.

# స్త్రీజనోద్ధరణ పాటుపడిన యోధురాలు

## దుర్గాబాయి దేశ్‌ముఖ్ జయంతి సందర్బంగా

విజయవాడ,జూలై15: తన జీవితమంతా సమాజ సేవకు ముఖ్యంగా స్త్రీజనోద్ధరణకు అంకితం చేసిన స్ఫూర్తిప్రదాత శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్. ఈమె దేశభక్తురాలిగా, స్వాతంత్ర్య సమరయోధు రాలిగా, సంఘ సంస్కర్తగా, కార్యకర్తగా, రచయిత్రిగా... తన కాలంలో మరెవరూ చూపని ధైర్యసాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచిపోయారు.మన ఆంధ్రరాష్ట్రం గర్వించదగ్గ మహిళామూర్తులో దుర్గాబాయిని అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చు. 1909 వ సంవత్సరం జూలై 15వ తేదీన కాకినాడలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యంనుండీ ప్రతిభాపాఠవాలను కనబరుస్తూ పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసులవారికీ విద్యాబోధన కావించేవారు.అందరూ మనిషులుగానే పుడతారు.. కానీ కొందరు మాత్రమే మహామనుషులుగా నిలుస్తారు. నేటి సమాజంలో వేనూళ్లుకున్న స్వార్థం.. నేను, నావాళ్లు.. అనే పదాలకు పూర్తి భిన్నంగా మేము మావాళు అనే భావనతో సమాజంలో మార్పుకు.. సంఘహితం కోసం చేసిన కార్యక్రమాలకు తమ సొంత డబ్బులు, అస్తులు కూడా అమ్మి నేటికి ఆ కార్యక్రమాలతో మానవ జాతిలో చిరస్థాయిగా తరతరాలుగా నిలిచిపోయిన వారే మహనీయులు. అలాంటి వారిలో దుర్గాబాయ్ దేశ్ ముఖ్ ఒకరు.ఆమె వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ, ఓ గొప్ప మహోన్నత శక్తి. మేధావిగా, న్యాయకోవిదు రాలుగా, మానవతావాదిగా, ఆంధ్రమహిళాసభ వ్యవస్థాంకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా కీర్తి సాధించారు. దుర్గాబాయి తన 11 సంవత్సరాల ప్రాయంలో ఖాదీ ప్రదర్శన జరుగుతున్న సమయంలో ఆమెను వాలంటీర్‌గా నియమించినపుడు ఆ ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన పండిట్ నెహ్రూగారిని టికెట్ లేని కారణంగా అనుమతించలేదు... బ్రిటిషు అధికారులచే 'ఆడసింహం'గా అభివర్ణించబడ్డ ధీరవనితగా, తనను తాను సంఘానికి సమర్పించుకున్న పూజనీయ వ్యక్తిగా, చైతన్య సేవా స్రవంతిగా అందరినోటా కీర్తించబడ్డ దుర్గాబాయి... 1981 మే 9వ తేదీన హైదరాబాదులో పరమపదించారు.

# మాకొద్దీ తెల్లదొరమంటూ..'ఎలుగెత్తిన మహాకవి

## జాతీయ కవి శ్రీ గరిమెళ్ల సత్యనారాయణ

శ్రీకాకుళం,జూలై15: గరిమెళ్ల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట తాలూకా గోనెపాడు గ్రామంలో 1893 జూలై 14న జన్మించారు.'మాకొద్దీ తెల్లదొరమంటూ..' గేయం రాసి పాడి నాటి ఉద్యమకారుల్లో స్ఫూర్తి రగిలించిన మహోన్నత వ్యక్తి గరిమెళ్ల సత్యనారాయణ.. జాతీయ గేయకవిగా ప్రసిద్ధి పొంది తన గీతాల తూటాలతో బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించడమే కాకుండా వారి ఆగ్రహానికి గురై జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి గరిమెళ్ల.. దేశభక్తిపై గరిమెళ్ల రాసిన కవితలు అప్పటి కలెక్టర్ బ్రేకన్ ఆగ్రహానికి గురై జైలుశిక్ష అనుభవించిన వారిలో మొదటి వారు.. జాతీయోద్యమంలో శ్రీకాకుళం జిల్లా కీర్తిని ఇనుమడింపజేసిన జాతీయ గేయకవి, గరిమెళ్ల సత్య నారాయణ స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం.. 1920 డిసెంబర్‌లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహా సభలో సహాయ నిరాకరణ తీర్మానంతో స్ఫూర్తి పొంది ఆ వీరావేశంతో ఉద్యమంలోకి గరిమెళ్ల ప్రవేశించారు. 'మా కొద్దీ తెల్లదొర తనమూ.. దేవ' రాసిన గీతానికి జైలుశిక్ష అనుభవించారు. ఆ తరువాత బయటకు వచ్చిన ఆయన ప్రజల్లోకి వెళ్లి బ్రిటిష్ వారికి గడగడలాడించే అనేక గేయాలు రాసి పాడి గంభీరంగా పాడి స్ఫూర్తి రగిలించారు. దీనిని గమ నించిన నాటి బ్రిటీష్ అధికారులు ఆయనకు కాకినాడ మేజి స్ట్రేట్ ముందు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. ఆయన జైలులో ఉండ గానే 1923లో తండ్రి వెంకటనరసింహం మృతి చెందారు. క్షమాపణ చెబితే విడిచిపెడతామని అధికారులు పేర్కొన్నా దానిని ధిక్కరించి ఆయన శిక్షను పొందారు. కొద్ది రోజుల్లోనే భార్య మరణించారు. అప్పుల పాలై తన ఆస్తులను కూడా విక్ర యించుకోవాల్సి వచ్చింది. ఎన్నో రచనలు చేయడమే కాకుండా ఆల్‌ఇండియా రేడియో ప్రసా రానికి రచనలు చేశారు. చివరిదశలో ఆరోగ్యం క్షీణించి దుర్భర జీవితాన్ని అనుభవించి మద్రాసు వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ గడిపాడు..స్వాతంత్యానంతరం దేశంలో ప్రబలిన అవినీతికి విసిగి వేసారిన గరిమెళ్ల మిత్రుల్లో కొందరు ఆయనను 'మాకొద్దీ నల్లదొరతనము..' అంటూ కొత్త పాట రాయాల్సిందిగా కోరారు. అయితే, నరనరానా దేశభక్తిని జీర్ణించుకున్న ఆయన అందుకు అంగీకరించలేదు.1952 డిసెంబరు 18న మృతి చెందారు. స్వాతంత్య సమరంలో చేసిన సేవలకు గుర్తు గా 1993లో స్వగ్రామం ప్రియాగ్రహారంలో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి

## నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి

కడప,జూలై15 : దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగినా యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని చెప్పడం వల్ల యువతో ఆందోళన నెలకొని ఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ కాలయాపన చేయడం వల్ల ఎందరో యువత ఆశలను దెబ్బతీశారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసిస్తున్నారు. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

## కౌలు రైతులు ప్రతి ఒక్కరు సి సి ఆర్ సి కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్, ఏఓ.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:- మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో పంట సాగు హక్కు పత్రాల మీద, రైతు సేవ కేంద్రాల సిబ్బందికి, గ్రామ రెవిన్యూ అధికారులకు తహశీల్దార్ మురళీమోహన్, మండల వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ మండలంలోని కౌలు కు వ్యవసాయనీ చేసే ప్రతి రైతు సి సి ఆర్ సి కార్డ్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు. దీనివలన ప్రకృతి వైపరీత్యాలు జరిగినపుడు అకాల వర్షాల వలన పంటలు దెబ్బతిన్నప్పుడు, పంటలు పండించిన తర్వాత మార్కెట్ యార్డు నందు ధాన్యం అమ్ముకోవాల్సి వచ్చినప్పుడు ఈ కార్డ్స్ ఉపయోగపడతాయని తెలిపారు. కౌలు కార్డు దరఖాస్తు కొరకు భూయజమాని యొక్క ఒన్ బి, పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్పోర్టు సైజు ఫొటోలు, కౌలు కు సాగుచేసే వారి యొక్క ఆధార్ కార్డు జిరాక్స్, రెండు ఫొటోలు తీసుకొని రైతు సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ ఐ, ఏఈఓ, వీఆర్వోలు, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బనగానపల్లె జనసేన నాయకులు.



బనగాన పల్లె నియోజక వర్గంలో ని కోవెలకుంట్ల మండలానికి చెందిన జనసేన నాయకులు నియోజక వర్గ ఇంచార్జి సురేష్ బాబు , కిట్టు ,గురప్ప ఆదివారం నాడు పర్యాటకశాఖ మరియు సినిమాటోగ్రఫీ ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ను నంద్యాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బనగానపల్లె నోయోజక వర్గం లోని పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి గురించి చేర్చించడం జరిగింది.

## వాసంతిపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



శ్రీ ప్రస్థానం:-ముచ్చుమర్రి గ్రామంలో చిన్నారి వాసంతిపై అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్ డిమాండ్ చేశారు. సోమవారం ఆత్మకూర్ రెవిన్యూ డివిజన్ అధికారి దాసుకు వినతీ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలోని పగిడ్యాలా మండలం ముచ్చుమరి గ్రామంలో తొమ్మిది రోజులు కిందట చిన్నారి వాసంతి దారుణ హత్యకు గురైందన్నారు. వాసంతి ఆచూకీ ఇంత వరకు కనిపెట్టలేకపోవడం ముమ్మాటికి ఇది ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. ఈ దుర్మార్గపు చర్యలకు పాల్పడిన వారు ఎవరైనా సరే వారి వెనక ఎంతటి వారున్నా ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, త్వరగా వాసంతి మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్ప చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి సిపిఐ మండల కార్యదర్శి వెంకట శివుడు, అయ్యాస్వామి, మోక్షేసురుడు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రజతమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు స్వాతి, ఆత్మకూరు మహిళా సంఘం తాలూకా కార్యదర్శి మూర్తుజాబీ పాల్గొన్నారు.

## 18 న మండల సర్వసభ్య సమావేశం.

దొర్నిపాడు,జూలై:15, శ్రీ ప్రస్థానం న్యూస్ :- స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల18 వ తారీఖు గురు వారం ఉదయం 11.00 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ. శ్రీని వాసులు

సోమ వారం ఓ ప్రకటన లో తెలిపారు. ఎంపీపీ.గోపవరం అమర్నాథ్ రెడ్డి, అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్లు, సంబంధిత శాఖల అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. గైర్హాజరైన అధికారుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు...




శ్రీ ప్రస్థానం-గడివేముల:- జూలై 16 :-రాష్ట్రంలో పప్పుల ధరలు సామాన్యులను షాక్ ఇస్తున్నాయి. ఈ రోజుల్లో ఏదయినా కొనాలన్నా భయంగా ఉంది.. తినాలన్నా భయంగా ఉంది ప్రస్తుతం అలాంటి రోజులు నడుస్తున్నాయి. రోజు రోజుకు అమాంతం పెరుగుతున్న నిత్యావసర ధరలు సామాన్యులకు చెమటలు పట్టిస్తున్నాయి.మొన్నటి వరకు ఉల్లి, టమాటా చేతికి కూడా అందలేదు తాజాగా ఇప్పుడు ఆ లిస్టులో కంది పప్పు కూడా చేరింది.కంది పప్పు ఎన్నో ఆరోగ్య సమస్యలకు చెక్ పెడుతుందని నిపుణులు కూడా చెబుతుంటారు. దీన్ని వారంలో 3 సార్లు కూడా తినేవారు ఉన్నారు. ఈ ధరలు భారీగా పెరిగాయి. గత నెలలో కిలో పప్పు ధర రూ. 150-160 రూపాయలు ఉంటే, ఇప్పుడు ధర గణనీయంగా పెరిగింది. ఇప్పుడు కిలో కందిపప్పు ధర రూ.200కి చేరగా.. మార్కెట్ లో మాత్రం కిలో కంది పప్పును రూ. 220 రూపాయలకు విక్రయిస్తున్నారు. అదే సమయంలో వర్షాలు, దిగుబడి తగ్గడంతో రేట్లు పెరిగాయని అంటున్నారు. ముందు ముందు ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

## అన్నదాతసుఖీభవ పథకముక్రిందప్రకటించిన20,000 రూ" తక్షణమే ఈఖరీఫ్ నుండి రైతులకు అందించాలి



### సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్

నంద్యాల పట్టణంలోని కలెక్టర్ కార్యాలయం లో ప్రజా దర్బార్లో కలెక్టర్ గారికి రైతు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు అనంతరం సిపిఐ (యం యల్ )లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా రైతులు వరుస విపత్తులతో, కరువుకాటకాలతో నిత్యము పంటలు సాగు చేసి అప్పులు పాలవుతున్నారని ఏంతమంది పాలకులు వచ్చినా పాలకులు రాతలు బాగున్నాయి తప్ప రైతుల తలరాతలు మాత్రము చిద్రము అవుతున్నాయని వరుసగా ఖరీఫ్ లో నష్టపోతే పంటలుభీమా, లేదు,కదా కనీసం అరకోరగా పంటనష్టపరిహరము, కరువు మండలాలు గా ప్రకటించినారు కాని రైతులకు పలితము మాత్రం శూన్యమని రఖీలోకూడ కరువుమండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నారు తప్ప ఇంతవరకు సహాయచర్యలు చేపట్టలేదని రైతులు పరిస్థితి రాను, రాను పాలకులపై నమ్మకముసన్నగిల్లుతున్నది. సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి గత అయిదు సంవత్సరములలో ఒక్కరూపాయి కూడ నిధులు కేటాయించక పోవడం వలన రైతులు చాలా నష్ట పోయారని ఈ ప్రభుత్వమైనా రైతులు అన్నివిధాలుగా అధుకోవాలని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు ప్రభుత్వం ప్రకటించిన సాగు సాయం రైతుకు 20 వేలు ఈ ఖరీఫ్ సీజన్లోనే అందించేందుకు కృషి చేయాలని పెరిగిన ఉత్పత్తి ఖర్చుల కనుగుణంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచి పంట రుణాలు 3 లక్షల వరకు వడ్డీలేకుండా 5 లక్షల వరకు పావలా వడ్డీతో ఇవ్వాలని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియ చేపట్టి రుణాలు అందించాలని రాష్ట్రంలోని ప్రాజెక్టుల క్రింద ఉన్న ప్రధాన కాలువలు, మేజర్, మైనర్ కాలువలతోపాటు డెల్టా ప్రాంతాల్లోని మురుగు నీటి కాలువుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతాంగానికి చెల్లించాల్సిన నిధుల బకాయలపై శ్వేతపత్రం విడుదల చేయాలని గత రబీ కాలంలో ప్రభుత్వం సేకరించిన ధాన్యం బకాయిలను రైతాంగానికి వెంటనే చెల్లించాలని నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను రద్దు పరచాలని ఖరీఫ్ సాగుకు అవసరమైన పచ్చిరొట్టె, విత్తనాలు, వరి, వేరుశనగ, కంది తదితర విత్తనాలను 90% శాతం సబ్సిడీ పై రైతులకు అందించాలని వ్యవసాయానికి అవసరమైన పనిముట్ల కొనుగోలుపై 50%శాతం సబ్సిడీ పై అందించాలని జిల్లా వ్యాప్తంగా కల్తీ విత్తనాలను అరికట్టి కల్తీ విత్తనాలను అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో మార్పులు తేవాలని పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించి వర్షాకాలం ప్రారంభమైనందున మొక్కలు నాటే విధంగా ప్రభుత్వం యుద్ధప్రాతి పాదికాన చర్యలు చెపటాలని సేద్య పరికరాలకు 90%శాతం సబ్సిడీతో రైతులకు అందించి అటవీ జంతువుల దాడిలో మరణించిన రైతు కుటుంబాలకు 15 లక్షల రూపాయలు గాయపడిన వారికి 5లక్షల ఎక్స్ గ్రేసీయా చెల్లించాలని నష్టపోయిన ఆహార పంటలకు ఎకరాకు 30వేలు వాణిజ్య పంటలకు ఎకరాకు 75వేలు ఉద్యాన పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని గత సంవత్సరంలో రబీ కాలంలో కరువు వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించి పంటలకు భీమా నిధులు విడుదల చెయ్యాలని వారు డిమాండ్ చేశారు గతంలో టీడీపి ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ 4,5 విడతల బకాయిల తరువాత వచ్చిన వైస్సార్సీపీ ప్రభుత్వం చెల్లించ లేదని నూతన టిడిపి ప్రభుత్వం 4,5 విడతల రుణమాఫీ నిధులను విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కౌలు రైతుల సాగు సాయం ఎకరాకు పదహేను వేలు ఇవ్వాలని రాష్ట్రంలో అప్పుల బారిన పడిన రైతు కౌలు రైతు అన్ని రకాల పంట రుణాలను రద్దు చెయ్యాలని ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు

## బీసీ కులాల సుస్థిర అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అగ్రస్థానం ఇవ్వాలి

### బీసీల సంక్షేమం ఢ అభివృద్ధి -- జాతీయ బీసీ అభివృద్ధి సంఘం లక్ష్యం:

మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను బీసీ వెల్ఫేర్ డెవలప్మెంట్ సంఘం జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు కలిసి మెమోరాండం సమర్పించారు . ఈ సందర్భంగా బీసీల ప్రధాన జాతీయ కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మాట్లాడుతూ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్థిక అభివృద్ధి తోడ్పడడాలని అప్పుడే అభివృద్ధి ఫలాలు బీసీల అందరికీ అందే అవకాశం ఉందని , స్త్రీలను సాధికారులనుగా చేయాలని , బీసీల సుస్థిర ఆర్థిక , రాజకీయ , అభివృద్ధికి ఉపాధి కల్పన , ఉత్పాదకత ఉపాధి మరియు వృత్తి నైపుణ్య అవకాశాలు కల్పించే విధంగా సుస్థిరమైన, సమ్మిళితమైన ఆర్థిక , రాజకీయ అభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు . మహిళలు, బిసి ,ఎస్సి, ఎస్టీ , మైనార్టీల ఆర్థిక , రాజకీయ , సాంఘిక, సాంస్కృతిక ఎదుగుదలకు మరియు అత్యంత వెనుకబడిన బీసీ కులాలైన వడ్డెర , దొమ్మర, పిచ్చిగుంట్ల మొదలగు కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని నేషనల్ బీసీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది . 1. ప్రత్యేకంగా బీసీల కోసం కోరిన అంశాలు .2. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలని నామినేటెడ్ పదవులలో బీసీల రాజకీయ ఎదుగుదలకు 50 శాతం రిజర్వేషన్ యాక్ట్ 24 ప్రకారము యాక్టర్ నంబరు 19 ప్రకారం చేయాలని నామినేటెడ్ కాంట్రాక్టు పనులలో నామినేటెడ్ కాంట్రాక్ట్ సర్వీసులలో 25 ప్రకారము కేటాయించాలని నామినేటెడ్ పదవులలో బిసి స్త్రీలకు ఆర్థిక స్వావలంబన ఎదుగుదలకు మహిళా బీసీ ఆర్థిక సాధికార సంస్థను శాశ్వత ప్రతిపాదికన ఏర్పాటు చేయాలని ఈ చట్టాన్ని జీవో ఎంఎస్ నంబర్ 66 ప్రకారము విద్యాసంస్థలలో ప్రవేశాలలో ఉద్యోగ విషయాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పరచాలని డాక్టర్ బత్తుల సంజీవరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 3. కులాల వారీగా ఏర్పాటు చేసిన కార్పొరేషన్లకు ప్రతి కార్పొరేషన్ కు 75 కోట్లు బడ్జెట్ మంజూరు చేయాలని 139 కులాల అభివృద్ధి కొరకు రాష్ట్ర బడ్జెట్లో 50 శాతం బడ్జెట్ మరియు రిజర్వేషన్లు 39 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , 4. భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి ఆర్టికల్ 340 ప్రకారము బీపీ మండల్ కమిషన్ నివేదికను అమలు చేయాలని దీని ప్రకారం జనవరి 1న 1979 జనతా ప్రభుత్వం కాలంలో ఏర్పాటు చేసిన బీసీ కమిషన్ చైర్మన్గా బీపీ మండల్ బాధ్యతలు చేపట్టిన వారు సమర్పించిన నివేదికను ఇప్పటివరకు అమలు చేయలేదు కాబట్టి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## ఈ నెల 18న సర్వసభ్య సమావేశం.

ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి.










నంద్యాల/మహానంది-శ్రీ ప్రస్థానం:- మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 18 గురువారం రోజున నిర్వహిస్తున్నట్టు ఎంపిడీఓ శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఎంపిపి బుడ్డా రెడ్డి యశస్విని అధ్యక్షతన ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని తిమ్మాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో హాజరుకావాలని కోరారు.

## లారీ ఢీకొని తల్లి బిడ్డ మృతి.

తిరుపతి జిల్లాఏర్పేడు వెంకటగిరి రోడ్డు పక్కన ఆటో కోసం నిరీక్షిస్తున్న తల్లీబిడ్డల పైకి ఓ లారీ దూసుకొచ్చింది. ఈ దుర్ఘటనలో తల్లి, రెండేళ్ల కుమార్తె దుర్మరణం చెందారు. కుమారుడుతీవ్రంగా గాయపడ్డాడు. బాలుడి పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషాద సంఘటన ఏర్పేడు మండలం అముదూరు క్రాస్ వద్దఆదివారం రాత్రి జరిగింది.ఏర్పేడు సీఐ శ్రీరామ శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాళహస్తి మండలం రామానుజపల్లె గ్రామానికి చెందిన బాపన శివకుమార్ భార్య శారద (22) తన కుమారుడు కుమార్తెతో ఆటో కోసం నిరీక్షిస్తుండగా తల్లీ బిడ్డల పైకి దూసుకొచ్చిన లారీతల్లి, రెండేళ్ల కుమార్తె దుర్మరణంకుమారుడి పరిస్థితి విషమం..కుమారుడు కార్తీక్(4), కుమార్తె వైష్ణవి(2)ని తీసుకుని ఈనెల 13వ తేదీన తన పుట్టిల్లు అయిన రేణిగుంట మండలం మల్లవరానికివెళ్లింది. తిరిగి ఆదివారం సాయంత్రం రామానుజపల్లె వెళ్లడానికి ఇద్దరు బిడ్డలతో పాటు తల్లి విజయమ్మ (50)ను తీసుకుని వెంకటగిరి బస్సు ఎక్కింది. 6.45 గంటల సమయంలో అముదూరు క్రాస్ వద్ద బస్సు నుంచి దిగారు. అక్కడి నుంచి రామాంజునపల్లి వెళ్లడానికి ఆటో కోసం నలుగురూ రోడ్డు పక్కన నిరీక్షిస్తున్నారు. ఇంతలో మృత్యుశకటంలా ఓ లారీ వీరిపైకి దూసుకొచ్చింది. ఈ దుర్ఘటనలో శారద అక్కడికక్కడే మృతి చెందారు. ఆస్పత్రికి తరలిస్తుండగా వైష్ణవి మృతి చెందింది. తీవ్రంగా గాయపడ్డ కార్తీక్ నీ టోల్ ప్లాజా అంబులెన్సులో శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విష మించడంతో పట్టణంలోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా, వైద్యుల సూచనలతో రేణిగుంట మండలం లోని అమరా ఆస్పత్రికి తీసుకెళ్లారు. కాగా ఈ ప్రమాదంలో శారద తల్లి విజయమ్మకు ఎలాంటి గాయాలుకాలేదు. ఏర్పేడు సీఐ కేసు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఖాజా హుస్సేన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




కర్నూల్ సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ గారు మక్కాయాత్రకు (ఉమ్రా యాత్ర) వెళుతున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి సాకే శైలజనాథ్ గారు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు గారు ఖాజా హుస్సేన్ గారికి శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు. శైలజనాథ్ గారు మాట్లాడుతూ ఖాజా హుస్సేన్ గారు అల్లా దయతో ఉమ్రా యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ, డిసిసి ఉపాధ్యక్షులు కే వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సి వెంకట రాముడు మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాద్రి పాషా, డిసిసి కార్యదర్శి అబ్దుల్ హై మొదలు గారు పాల్గొన్నారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757